అనేనాపి హేతునా మహత్త్వం తస్య న్యాసస్య పరిలక్ష్యతే యత్ । స్వయం మహాదేవోఽపి, ఆత్మానమాత్మన్యవలోకయన్ అర్థాత్ ధ్యాయన్ ధ్యానాంగ తయా సద్యోజాతాది మంత్రాంగన్యాసం స్వప్రయోజనాభావేఽపి లోకసంగ్రహ మేవాభిపశ్యన్ చకారేతి । కాళిదాసః తపశ్చర్యారంభే భగవన్తం వర్ణయామాస । యథా –

శ్లో॥ అమీహి వీర్యప్రభవం భవస్య జయాయసేనాన్యమశన్తి దేవాః ।
స చ త్వదేకేషు నిపాతసాధ్యో బ్రహ్మాంగభూర్బ్రహ్మణి యోజితాత్మా ॥
(కాళిదాస కుమారసంభవే, 3సర్గే, 15శ్లోకః)

“..... బ్రహ్మణాం సద్యోజాతాది మంత్రాణామంగానాం హృదయాది మంత్రాణాం భూః స్థానం బ్రహ్మాంగభూః కృతమంత్రన్యాస ఇత్యర్థః । బ్రహ్మణి నిజతత్త్వే నిఘం 'వేదస్తత్త్వం–తపో బ్రహ్మ' ఇత్యుభయత్రాప్యమరః। యోజితాత్మా నియమితచిత్తః మంత్రన్యాసపూర్వకం బ్రహ్మధ్యాయన్నిత్యర్థః। ఇతి మల్లినాథః॥

అఖిల దర్శన సార్వభౌమేణ శ్రీమదప్పయదీక్షితేంద్రేణాపి స్వరచిత శివార్చనప్రకాశే సర్వత్రాయమేవ భావః స్ఫుటీకృతః ॥

వస్తుతస్తు న్యాసవిధేర్మహాతాత్పర్యే పర్యాలోచ్యమానే క్రమాదద్వితీయాత్మ భావాపత్తిరేవేతి న్యాసతత్త్వాన్యస్తలదర్శినా యోగినీహృదయవ్యాఖ్యాత్రా భాస్కరాయ మఖినా ।

'ఏవం యోన్యస్తగాత్రస్తు సపూజ్యః సర్వయోగిభిః ।
నాస్త్యస్య పూజ్యో లోకేషు పితృమాతృముఖోజనః ॥
స ఏవ పూజ్యస్సర్వేషాం సః స్వయం పరమేశ్వరః ॥'

ఇతి శ్లోకవ్యాఖ్యాన సందర్భే అవిష్కృతమ్ ॥

తథాహి షోఢాన్యాసమహిమానమావిష్కరోతి ఏవమిత్యాది ... యం ప్రణమేదిత్యస్య క్రోధేన ప్రణమేదిత్యర్థ । ఇతి సౌభాగ్యరత్నాకరే స్థితం యుక్తం చైతత్ ॥

ఖం వాయుమగ్నిం సలిలం మహీం చ జ్యోతీంషి సత్త్వాది దిశో ద్రుమాదీన్।
సరిత్సముద్రాంశ్చ హరేః శరీరం యత్కించభూతం ప్రణమేదనన్యః ॥

ఇతి విష్ణుభాగవతోక్తరీత్యా దేవ్యనన్యస్య సర్వత్ర దేవీభావనాయా అవశ్యకత్వేన సర్వస్యాపి నమస్కార్యత్వాత్, ప్రకృతానమస్కార్యత్వావచ్ఛేదికాయాః స్వాపేక్షయాఽపకృష్టతాయాభేదవ్యాప్యాయాః పునః పునర్విభావనేనాద్వైతోపాస్తి విరోధాపత్తేః, విజాతీయ ప్రత్యయ తిరస్కారాభావాత్ । న చ స్వాపేక్షయోత్కృష్ట తాయా నమస్కార్యతావచ్ఛేదికాయా అపి భేదవ్యాప్యత్వేన స దోషస్తుల్య ఏవేతి వాచ్యమ్ । మిథస్తుల్యానామపి 'అన్యోన్యగురవో విప్రాః' ఇత్యాది వచనైః పరస్పరం విధానేనాన్యాపకృష్టతాయా ఏవ(వా) నమస్కార్యతావచ్ఛేదకత్వాత్ । న చ స్వనమస్కార నిరాసాయ స్వభిన్నత్వస్యాపి తత్ర విశేషణీయత్వేన తద్దోషతాదవస్థ్యం శంక్యమ్। స్వస్మిన్నపి బ్రహ్మభావనయా 'తస్మై మహ్యం నమోనమః' ఇత్యాద్యభియుక్తవచనాచ్చ స్వనమస్యేష్టత్వాత్ । అనన్య ఇతి పదేన భాగవతేఽప్యస్యార్థస్య జ్ఞాపితత్వాత్ ॥

సర్వోపప్లవరహిత ప్రజ్ఞానఘన ప్రత్యగర్థో బ్రహ్మాహమస్మి ।
సోఽహమస్మి బ్రహ్మాహమస్మి
॥ఓమ్ ॥

న్యాసమీమాంసా భావప్రకాశిక

'అర్థవిజ్ఞాన సర్వస్వం శిష్యవాత్సల్యవారిధిమ్ ।
శ్రీశివానంద నాథాఖ్యం విశ్వనాథ గురుం భజే ॥'
'యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ॥'

పవిత్రములైన యజ్ఞ-దాన-తపః కర్మలు అపరిత్యాజ్యములేగాక అవశ్యమాచరించదగినవని గీతాశాస్త్రము నుడువుచున్నది. యజ్ఞాది కర్మలు వర్ణాశ్రమాది యోగ్యతల ననుసరించి అనేక విధములుగా సమష్టిగను, వ్యష్టిగను, స్వతంత్రముగను లేక జ్ఞానాంగముగను ప్రతిపాదింపబడినవి.

'యజ' (దేవపూజా సంగతికరణేషు) ధాతువు నుండి నిష్పన్నమైన యజ్ఞ శబ్దమునకు 'పూజ' యని అర్థము. పూజయనగా సంకల్పము మొదలుకొని ఉద్వాసన పర్యంతము గల అనేకములైన ఉపచారములయొక్క సమాహారమైన దేవతా సంబంధియైన విశిష్టమగు కర్మ లేదా అపకృష్టుడు తనయందొక విశిష్టమైన ఉత్కృష్టతను కలిగించుకొనుటకై తనకంటెను ఉత్కృష్టుడైనవానిఁ గూర్చి చేయు ఉచితమగు సేవయేగాని వేరొకటి గాదు. కావుననే దేవతలనుద్దేశించి చేయు ఉపచారములయందే గాక మాతా పితృ గురువుల నుద్దేశించి చేయు ఉపచారముల యందుగూడ ఈ పూజాశబ్దము ప్రయుక్తమగుచున్నది. లౌకికాలౌకికములైన వివిధ పూజలకు ఫలమేమి? అను ప్రశ్నకు శ్రుతి స్మృతీతిహాస పురాణములు, ధర్మశాస్త్ర ములు, దర్శనములు మరియు తంత్రములు పూజ్య పూజకులకు ఐక్యభావాపత్తియని, లేదా పూజకునకు పూజనీయునితో సామ్యము లేక తాదాత్మ్యము కలుగుటగాని ఫలమని ఏకకంఠముగా చాటుచున్నవని సమాధానము.

ఇట్టి మహాఫలమును ప్రసాదించు పూజా విధానములు లోకమున బహు ప్రకారములయ్యు శాస్త్రములందీ విధానములు విశేషముగా పేర్కొనబడినవి. ఇచ్చట శాస్త్రములనగా వేదములు వేదాంగములు లేదా వేదావిరుద్ధములైన తంత్రములని గ్రహింపవలయును.

పూజయనగా దేవతోద్దేశక ద్రవ్యత్యాగాత్మకమైన యాగమే కదా! ఐనచో త్యాగాత్మకములుగాని ఆవాహనాదులయందు యాగశబ్దమెట్లు ప్రవర్తించునని సంశయించనవసరము లేదు. ఇష్టి పశు సోమ సముదాయమునందు రాజసూయ శబ్దము ప్రవర్తించినట్లు త్యాగాత్మకములైన ఉపచారములవలె త్యాగాత్మకములుగాని ఆవాహనాదులు గూడ పూజనీయునకు ప్రీతిని కలిగించుటవలన శాస్త్రకారులు వానిని గూడ యాగము (పూజ)గానే భావించినారు.

మాతాపితృగురుదేవతాది పూజలయందు వర్ణాశ్రమాది భేదములు లేకుండ మనుష్యమాత్రుడు అధికారము కలిగియున్నాడని వీరమిత్రోదయ మను ధర్మశాస్త్ర గ్రంథము చెప్పుచున్నది. ఇది సామాన్యవిధి. వర్ణాశ్రమాద్యధికారి భేదమును పురస్కరించుకొని విశేషవిధులు గూడ శాస్త్రములందు ప్రతిపాదింపబడినవను విషయమును విస్మరింపరాదు.

సాధారణముగా ప్రతి కర్మయందేదియో యొక అంశము ప్రధానమై తదంగముగ మరికొన్ని అంశములుండునట్లే పూజాంగముగ కొన్ని అంశములు శాస్త్రములందు విధింపబడినవి. అట్టివానిలో న్యాసములు ప్రధానములైనవి. ఈ న్యాసములు ఏ ప్రయోజనమునుద్దేశించి శాస్త్రమునందు విధింపబడినవియని విచారించుట ఈ గ్రంథముయొక్క ప్రధాన లక్ష్యము. అసంఖ్యాకములైన న్యాసము లలో కొన్ని అవశ్యాచరణీయములు మరికొన్ని ఇతోధికాభ్యుదయ హేతువులు. కావున సాధకుడు 'అకరణే ప్రత్యవాయ హేతువులైన న్యాసాదులను అవశ్యముగా ఆచరింపవలయును. ఇతరములైన న్యాసములను యథావకాశ మాచరించుట అభ్యుదయహేతువు. అవశ్యాచరణీయములైన న్యాసాదుల

నాచరించక సాధకునకు ప్రధాన పూజకత్వ యోగ్యత సిద్ధింపదు. అయోగ్యునిచే నాచరింపబడిన పూజ (యోగ్యమైన) పూజనీయ దేవతకు చెందకపోవుటయేగాక ఆ దేవతకపకర్షను కలిగించుట జేసి ఆ దేవత వాని ఉపచారములను గ్రహించకపోవుటవలన చేసిన పూజ నిష్ఫలమగును. లేదా దేవత ఆగ్రహించుట వలన విరుద్ధ ఫలమైనను ప్రాప్తించ వచ్చును. అభోజ్యభోజనాదులవలన తేజోహాని కలుగుట శాస్త్రానుభవసిద్ధముగదా!

సాధకాపరాధమువలన దేవతా విగ్రహములయందాహితమైన మహిమ తగ్గవచ్చును. అందువలననే దేవాలయములందు తిరోహితమైన దేవతా మహిమను తిరిగి ప్రకాశింపజేయుటకు సంప్రోక్షణాది కర్మలు విధించబడినవి గదా! కావున సాధకాపరాధమువలన దేవతకపకర్ష యెట్లు కలుగునని ప్రశ్నించరాదు. శాస్త్రవిధుల ననుసరించి విగ్రహములయందు దేవతాతత్త్వ మాహితమైన పిమ్మట విగ్రహము ప్రాకృత విగ్రహముగాక దేవతయే అగుచున్నది. కావున సాధకాపరాధమువలన దేవతకపకర్ష కలుగుననుట యథార్థమే. దేవతాతత్త్వాశ్రయములైన విగ్రహముల యందు ప్రాకృత విగ్రహదృష్టి నరకహేతువని స్మృతులు పేర్కొనుట విజ్ఞులకు తెలియనిది గాదు.

కావున పై యనర్థ పరంపర కలుగకుండుటకై సాధకునియందు పూజ్య దేవతాసాజాత్యము సాధించవలసియున్నది. కాని సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాది కల్యాణగుణ విశిష్టత, దివ్యములైన జన్మకర్మలు గల దేవతతో అజ్ఞతాశక్తతాది దోష దూషితుడు, ప్రాకృత జన్మకర్మలుగల సాధకునకు సాజాత్యము పొసగదు గదా!యని యనవచ్చును. కాని యట్లు పొసగుటకు వీలులేనిదానిని పొసగించుటకే న్యాసవిధి శాస్త్రములందు ప్రవర్తించినది. సాధకునియొక్క బుద్ధీంద్రియ మనః ప్రాణాదుల యందు ప్రాకృతత్త్వమును తొలగించి దివ్యత్వ మును దేవతాసాజాత్యమును కలిగించుటయే న్యాసములకు ప్రథమఫలమై యున్నది. ఐనను న్యాసములకు పరమ తాత్పర్యము పరంపరగా మహాఫలమైన కేవలాద్వైతమునందే కలదని గ్రంథాంతమున తెలియగలదు. 'రుద్రుడు

కానివాడు రుద్రునర్చించరాదు' 'దేవుడు కానివాడు దేవుని పూజించరాదు' అను నర్థము గల శాస్త్రవాక్యములీ యర్థమును ప్రధానముగా బోధించునవియే.

వాస్తవముగా బ్రహ్మస్వరూపుడైన జీవుడు అవిద్యాకామకర్మలవలన అబ్రహ్మముగా భాసించుచున్నాడు. కర్మోపాసనా సహకృతమైన తత్త్వజ్ఞానముచే అవిద్య తొలగిపోగా జీవుడు జీవుడుగాక బ్రహ్మమే యగుచున్నాడు. అవివేకముచే శుక్తిక (ముత్తెపుచిప్ప) రజతము (వెండి)వలె భాసించినను వివేకమువలన శుక్తిక శుక్తికగా భాసించినట్లు సాధకుడు స్వయముగా రుద్రరూపుడయ్యును అవిద్యచే తాను రుద్రుడను కానని తలంచుటచే శాస్త్రవిహితములైన న్యాసాదులు రుద్రత్వమును సముద్భావింపజేసి... అనగా మంత్రసంస్కారముచే నరుద్రుని రుద్రుడుగా నొనర్చి పూజనీయ సాజాత్యమును కలిగించి పూజకునకు నిజమైన పూజకత్వ ధర్మమును ప్రసాదించుచున్నది. అబ్రహ్మ బ్రహ్మమగుటలో, అరుద్రుడు రుద్రుడగుటలో సాక్షాత్కరణమైన తత్త్వజ్ఞానము భాసించుటకు వలసిన గుణాధాన దోషాపనయనాత్మక సంస్కారమును కలిగించుటజేసి న్యాసములు పరంపరగా మోక్షహేతువులగుచున్నవని శాస్త్ర తాత్పర్యముగా గ్రహించవలెను.

న్యాసశబ్దవిచారము

గతి దీప్తి ఆదానములను అర్థములుగల 'అస' ధాతువునకు, లేదా క్షేపణము (ఉంచుట) అను అర్థముగల 'అసు' ధాతువునకు 'ని' అను ఉపసర్గ, కర్మార్థమున లేదా భావార్థమున 'ఘఞ్' ప్రత్యయము పూర్వోత్తరానుషక్తములు కాగా నిష్పన్నమైన న్యాస శబ్దమునకు రక్షణార్థమై ఉత్కృష్టవస్తువును ఉచిత స్థలమునందుంచుట, లేదా స్వేష్ట వస్తువునందలి హేయాంశమును తొలగించి దీప్తిరూప గుణమును కలిగించుట అను అర్థములు కలుగుచున్నవి. అనగా న్యాసము గుణాధాన దోషాపనయనోభ యాత్మకమని గ్రహించవలయును.

న్యాసేతికర్తవ్యతా విచారము

సుస్నాతుడైన సాధకుడు బద్ధశిఖియై ఊర్ధ్వజ్ఝువై యథావిధి కృష్ణాజినాది ఆసనములయందుపవిష్టుడై సంకల్పించి స్వేష్టమంత్రజప దేవపూజాంగముగా

భూ-భూత శుద్ధ్యాదుల నాచరించి తత్తత్కల్పోక్త విధిననుసరించి కరహృదయాది న్యాసములు, విశేషముగా మాతృకాది న్యాసములను సంక్షేపముగాగాని విస్తరముగాగాని యథావిధి ఆచరించిన పిమ్మట ప్రధాన దేవతాపూజ నారంభించవలయును. ఈ విషయమున ఈ క్రింది ప్రమాణవచనార్థముల ననుసంధించునది -

'నమ' యను అంగుష్ఠమంత్రమునుచ్చరించుచు అంకుశముద్రచే శిఖను బంధించి తనను సాక్షాద్దేవీరూపముగా భావనచేయుచు సాధకుడు తన దేహమునందు మాతృకాకరశుద్ధ్యాది న్యాసజాలాత్మకమైన వజ్రకవచమును ధరించవలయును. ఇట్లు న్యస్తగాత్రుడైన సాధకుడు తాపత్రయ వర్జితుడై భూతప్రేతాదులవలని బాధలకతీతుడై ప్రాకృతమానుష భావమును వదలి సిద్ధసంచారణశీలుడై శివత్వమును పొందును (నిత్యోత్సవము).

శ్రీశతచండీయాగమునందు ప్రధానదేవతాపూజాధికారము సిద్ధించుటకై భూ-భూతశుద్ధి ప్రాణప్రతిష్ఠాన్తర్బహిర్మాతృకాద్యేకాదశన్యాసము లాచరించెదనని శ్రీదుర్గాకల్పద్రుమమున పూజాప్రకరణమున సంకల్ప స్వరూపము చెప్పబడినది.

భూ-భూత శుద్ధి ప్రాణప్రతిష్ఠానంతరము శ్రీరామపరమాత్మను స్మరించుచు 'ఆ రాముడను నేనే'యని భావనజేసి అంతర్బహిర్మాతృకామూర్తి పంజర కిరీట మంత్రన్యాసజాలాత్మకమైన వజ్రకవచమును స్వదేహమునందు ధరించవలయునని రామోపాసనాపద్ధతి.

గాయత్రీ పురశ్చరణ పద్ధతియందు భూ-భూతశుద్ధి ప్రాణప్రతిష్ఠలు పేర్కొనబడిన పిమ్మట 'అంగుష్ఠాభ్యాం నమః' 'ఓం భూః పద్భ్యాం నమః', 'ఓం రే గుహ్యాయ నమః' 'ఓం ణి వృషణాభ్యాం నమః' అను రీతి అనేకవిధ గాయత్రీ మంత్రన్యాసములు పేర్కొనబడినవి.

ప్రపంచసారాది తంత్రములను బోధాయన హిరణ్యకేశీయాది ఋషి ప్రోక్తములైన కల్పములననుసరించి సంప్రదాయము నతిక్రమించకుండ మహాన్యాస పూర్వకముగా పంచాంగరుద్రములయొక్క జపహోమార్చనాభిషేక విధిని వ్యాఖ్యానించుచు శ్రీమదభినవ శంకరాచార్యులు స్వీయరుద్రభాష్య

భూమికయందు 'యాతే రుద్ర శివాతనూః' 'మనోజ్యోతి' మున్నగు మంత్రముల నుచ్చరించుటయేగాక 'శిఖాయై నమః' 'గుహ్యాయ నమః' అనియు ఉచ్చరించి ఆయా అవయవములను స్పృశించవలయునని మహాన్యాసప్రయోగమును వివరించి సాధకులకు మహోపకారమును చేసినారు.

న్యాసవిధి

సాధకుడు ప్రారబ్ధకర్మవశమున ప్రాప్తమైన దేహేంద్రియ సంఘాతము యొక్క ప్రాకృతత్వమును తొలగించి దివ్యత్వమును అనుసంధించుటకై గుణాధాన దోషాపనయనాత్మకమైన న్యాసమును పూజనీయ దేవతాసంబంధియైన మంత్రముల నుచ్చరించుచు ఆయా అవయవములను స్పృశించవలెను. అనగా దేహేంద్రియాదుల యందు అహంత్వ-మమత్వాభిమానము గల్గియున్న జీవుడు, అతని దేహేంద్రియాదులును ప్రాకృతములైనందున అట్టి ప్రాకృత జీవోపహితము లైన ప్రాకృతావయవముల యందు మంత్రములను సాధనములుగా జేసికొని పూజ్యదేవతా తత్త్వము నావహింప జేయుటద్వారా (స్వాత్మదేహేంద్రియాదుల యందు) స్వేష్టదేవతా సాన్నిధ్యరూప పూజ్యదేవతా సాజాత్యమును సాధించ వలయునని తాత్పర్యము. శ్రీభాస్కరరాయలు గూడ 'ఆయా అవయవముల యందు ఆయా దేవతనుంచుట, ఉన్నట్లు భావన చేయుటయే న్యాసమని సౌభాగ్యభాస్కరమున నుడివినారు.

ఈ ప్రక్రియలో ప్రధానముగా నాలుగంశములు కలవు. అవి యివి-

1) ఉద్దేశ్యము : ప్రాకృత జీవోపహితాంగుష్ఠాద్యవయవత్వము

2) విధేయము : ఉపాస్య దేవతోపహితాంగుష్ఠాద్యవయవత్వము

3) కరణము లేదా సాధనము : మంత్రములు

4) సమర్పణ క్రియావాచకములు : నమః-స్వాహాది శబ్దములు. నమశ్శబ్ద యోగమున్నచో 'అంగుష్ఠాభ్యాం' అని చతుర్థీవిభక్తి, ఉద్దేశము నధిష్ఠానముగా పేర్కొనినచో 'అంగుష్ఠయోర్న్యసామి'యని సప్తమీ విభక్తియు వచ్చుట వ్యాకరణ సంప్రదాయము. కావున ఉభయ ప్రయోగములు సాధువులే.

నమశ్శబ్దమునకు నమస్కారమను అర్థముమాత్రమేగాక త్యాగము (సమర్పణము), అన్నము వజ్రము యజ్ఞము (యజ్ఞో వై నమః అని శ్రుతి) అను అర్థములు గూడ గలవు. 'పుష్పం విష్ణవే నమః' అనుచోట విష్ణువు నుద్దేశించి మంత్రము కరణముగా ప్రవర్తించిన త్యాగమునందు పుష్పము కర్మగా అన్వయించునని శబ్దశక్తిప్రకాశికయందు శాబ్దబోధ చెప్పబడినది. అనగా 'పుష్పం విష్ణవే నమః' అను వాక్యమును 'పుష్పం విష్ణవే సమర్పయామి'యని యర్థము. శ్రాద్ధ ప్రయోగమునందు గూడ 'పాద్యస్థానే గంధం నమః' అను వాక్యమున 'నమః' శబ్దమునకు 'సమర్పయామి' అని అర్థమేగాని నమస్కార మర్థముగాదు. కావున న్యాసములందు వచ్చు నమశ్శబ్దముకూడ సమర్పణక్రియావాచకమని నుడివినాము.

జపార్చనాదులయందు 'హృదయాయ నమః' 'శిరసేస్వాహా' ఇత్యాది కరహృదయాది న్యాసములు అవశ్యమాచరించవలయునని ప్రపంచసారసంగ్రహ శారదాతిలకాది తంత్రములు విధించుచున్నవి. కావున కరహృదయాది న్యాసము లనుష్ఠించక జపార్చనాదులనొనర్చుట శాస్త్రవిరుద్ధము. కరహృదయాది న్యాస ములు మూలమంత్రమునకు మాత్రమేయని భావించరాదు. శ్రీచక్రాద్యర్చనాంగ ముగ సాధకుడు మాతృకాది న్యాసములను చేసికొనినప్పుడు గూడ మాతృకాది మంత్రములకు సంబంధించిన కరహృదయాది న్యాసములను చేసికొన వలయును. ఇట్లు సర్వత్రానుస్యూతములైన కరహృదయాది న్యాసములు న్యాసాంతరాపేక్షచే ప్రకృతి న్యాసములగుచున్నవి. కావున 'ప్రకృతివద్వికృతిః కర్తవ్యా' అను పూర్వమీమాంసా న్యాయమునననుసరించి మరియు ఇతర ప్రమాణములాధారముగా ప్రకృతి భూతములైన కరహృదయాది న్యాసములవలె ఇతర న్యాసములను గూడ ఆచరించవలయునని సిద్ధాంతము.

న్యాసమనగా – 'అంగుష్ఠాభ్యాం నమః' అను మంత్రోచ్చారణము మాత్రమే యని భ్రమింపరాదు. ఎందుకనగా ఆయా మంత్రముల నుచ్చరించిన పిదప అనామికాంగుష్ఠయోగరూపమైన న్యాసముద్రతో బాహ్యాంగములను స్పృశించవలయును. అభ్యంతరాంగములయందు స్పర్శయసంభవముగాన

మానసికముగా స్పర్శభావన చేయవలయును. దేవతామూర్తులయందు న్యాస ముద్రాసక్తమైన పుష్పముతో స్పర్శరూప న్యాసమును చేయవలయునని యోగినీ హృదయ వ్యాఖ్యానమైన సేతుబంధమునందు శ్రీభాస్కరరాయలు స్పష్టముచేసినారు.

ప్రతిమాదులయందలి ప్రాకృతత్వమును తొలగించి అందు దేవతా సాన్నిధ్యమును సంపాదించుటకు స్థిరచరాది ప్రతిష్ఠాంగముగ విధించబడిన న్యాసములను ప్రతిమాదులయందు చేయవలయును. అట్లే సాధకుని ప్రాకృతత్వమును తొలగించి దేవతా సామ్య (సాజాత్య) రూపమైన దివ్యత్వమును అనుసంధించుటద్వారా పూజకునియందు యథార్థమైన పూజకత్వమును సాధించుటకు విధించబడిన న్యాసములను సాధకుని దేహేంద్రియాదులయందు చేయవలయునని సారాంశము.

ధర్మసింధువునందు పూజ్య ప్రతిమాది విచార సందర్భమున సాధక న్యాసములను పేర్కొని 'ఈ విధముగా దేహమునందు మరియు దేవతయందును యథావిధి న్యాసములజేసి హృదయాద్యంగ పంచక కలశశంఖాది పూజాసంభార ప్రోక్షణ పూర్వకముగా విష్ణుపూజ ప్రతిపాదించబడినది. కావున న్యాసములు పూజ్య- పూజకులయందు సమానముగా ప్రవర్తించునుగదాయను శంక కలుగును. కాని ఈ ప్రకరణమునందే నర్మదాబాణశాలగ్రామశిలాదులయందు సహజముగనే దేవతాత్వము నిత్యసన్నిహితమైనందున వానియందు ప్రతిష్ఠా సంస్కారములు చేయరాదని ప్రమాణము లొసంగబడినవి. మరియు స్థిరప్రతిష్ఠ జరిగిన లేదా స్వయంభువులైన క్షేత్రగత దేవతామూర్తులయందు ఉద్వాసనావాహ నాదులు కూడవని, అస్థిరముల యందు వికల్పములని, స్థండిలమునందు నిత్యములని చెప్పబడినది. సహజముగ దేవతాసాన్నిధ్యముగల నర్మదాబాణ సాలగ్రామ-స్వయంభూ మూర్తులయందువలె ఆ వాహనోద్వాసములు తదుపలక్షితములైన దేవతాసంబంధి న్యాసము స్థిరార్చనయందు కూడవని అస్థిరార్చనమున వికల్పముగాన ఆచరించకపోవుటవలన దోషములేదని, స్థండిలమున మాత్రము నిత్యమని -

ఉద్వాసావాహనే న స్తః స్థిరాయాముద్ధవార్చనే ।
అస్థిరాయాం వికల్పః స్యాత్ స్థండిలేతు భవేద్ద్వయమ్ ॥

అని ధర్మసింధువు స్పష్టము చేసినది.

'ఏవం దేహేచ దేవేచ న్యాసం కుర్యాద్విధానతః' అను వాక్యమును పురస్కరించుకొని పూజ్యపూజకులయందు న్యాసము లేకకాలమునందే ప్రవర్తించునని భావించరాదు. పై స్మృతివాక్యమునందు 'ఏవం దేహేచ' యని ముందు సాధకుని గ్రహించి పిమ్మట 'దేవేచ'యని దేవతను గ్రహించుటచే సాధకుడు స్వయముగా న్యాసములు చేసికొనిన పిమ్మటనే దేవతయందు న్యాసములు చేసి యర్చించ వలయునని క్రమము గోచరించుచునే యున్నది. ఈ విషయము వీరమిత్రోదయము నందలి పూజా ప్రకాశమునందు శౌనకోక్త విష్ణుపూజా ప్రయోగమునందు స్పష్టము చేయబడినది. చూడుడు –

బ్రాహ్మ ముహూర్తకృత్య పూజాసంకల్ప భూ భూతశుద్ధ్యనంతరము ఋషిచ్ఛందో దేవతాపూర్వకముగా 'ఓం అం మస్తకే' ఇత్యాదిగా మాతృకా న్యాసములను కలశాది పాత్రాసాదన పీఠపూజలను ప్రతిపాదించి 'సహస్రశీర్షేతి మంత్రేణావాహనం కుర్యాత్। శ్లో॥ భో స్వామిన్ జగతాంనాథ యావత్పూజావసానకం । తావత్ త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధౌ భవ॥ ఇతి ప్రార్థ్య పాదయోః పుష్పాంజలిం క్షిపేత్ । తతః పూర్వవత్ పురుషసూక్తేన దేవశరీరేపి న్యాసం కుర్యాత్ ॥"

ఇంతకు తేలిన విషయమేమనగా ఆవాహనోద్వాసన న్యాసములు స్థిర మూర్తులయందు ప్రవర్తించవని, అస్థిరములయందు వికల్పములని, స్థండిలము నందు నిత్యమని. కావున సాధకుడు దేవతాసాజాత్య (సామ్య)రూప పూజాధికార సిద్ధికై న్యాసములను చేసికొనవలసినదే కాని ఉపేక్షించరాదని గ్రహించునది.

ప్రస్తుతము విషయావగాహనమునకు మహాన్యాసవిధిని పరిశీలింతము.

మహాభారతము మహాభాష్యము మహాదేవ మహాపూజా మహాయజ్ఞము మహాదానములు మున్నుగా గలవానిలోని మహత్త్వము సంప్రదాయవిదులైన శాస్త్రకారులచేత యుక్తిప్రమాణసహితముగా నిరూపింపబడినది. అట్లే మహా

న్యాసముయొక్క మహత్త్వము గూడ నిరూపించబడవలయును. అరుద్రుడైన సాధకుని రుద్రునిగా నొనర్చుటయే మహాన్యాసముయొక్క మహత్త్వము. సాధారణముగా సకల మంత్ర జప దేవతార్చనములయందును సాధకుడు ఆయా మంత్రన్యాసములచే పూజ్యదేవతాసాజాత్యమును పొందుచున్నందున ఇతర న్యాసములకంటె నీ మహాన్యాసమునకుగల ప్రత్యేకత యేమిటియను ప్రశ్న కలుగును. కాని సకల పాపనివర్తకము, సర్వోపాసనా ఫలప్రదమును సకృజ్జప పూజనాదులవలెనే తత్త్వజ్ఞానమును కలిగించునట్టి కర్మోపాసనా జ్ఞానకాండాత్మకమైన సకల వేదసార భూతమైన శతరుద్రీయమునకు ప్రధానాంగ మగుటయే మహాన్యాసముయొక్క ప్రత్యేకతయని సమాధానము.

శుద్ధ్యతిశయపూర్వకమైన రుద్రత్వ సంపాదకమునగు నీ మహాన్యాసము నకు పూజ్య ప్రతిమా(శివలింగము)దులయందు ప్రవృత్తియా? లేక పూజకుని యందా?యని కొందరికి సంశయము కలుగవచ్చును. ఈ విషయమున ముందుగా మా అభిప్రాయమును నుడువుచున్నాము.

'నారుద్రోరుద్రమర్చయేత్' అను వాక్యముననుసరించి రుద్రుడు కానివాడు రుద్రునర్చించుటకు వీలులేనందున రుద్రార్చనాదులకు వలసిన రుద్రత్వ యోగ్యతను కలుగజేయుటకు మహాన్యాసము ప్రవర్తించినది. నర్మదా బాణమునందు శ్రీశైలాది క్షేత్రగత శివలింగాదులయందు ప్రతిష్ఠాది సంస్కారములు లేకయే రుద్రుడు నిత్య సన్నిహితుడగుటవలన అవియన్నియు సహజముగనే రుద్రాత్మకములగుచున్నవి. కావున రౌద్రీకరణ సాధ్యమైన మహాన్యాసమునకిచ్చట ప్రవృత్తియసంభవము. పరమార్థమున రుద్రరూపు డయ్యును అవిద్యాసంబంధముచే తాను అరుద్రుడనను దృఢమైన మిథ్యాజ్ఞాన మెవనికి గలదో వాడు అరుద్రుడు. అట్టి అరుద్రుడైన సాధకుని రుద్రునిగా నొనర్చుటకే ఈ రౌద్రీకరణరూప మహాన్యాసము ప్రవర్తించును. అది కానిదానిని దానినిగా మార్చుటయను నర్థమున వచ్చు (అభూత తద్భావేచ్విః) 'చ్వి' ప్రత్యయగర్భితమైన రౌద్రీకరణ శబ్దము సాధకునియందే సార్థకమగును.

అదియునుగాక రౌద్రీకరణమునకు త్వగస్థిగత సర్వపాపములనుండి విమోచనము. సమస్త ప్రాణులవలన అపరాజయము, యక్ష-గంధర్వ-భూత-ప్రేత-బ్రహ్మరాక్షసాదులనుండి భయరాహిత్యమును ఫలముగా చెప్పబడినది. ఇట్టి ఫలాభిసంధి సాధకునియందు కలదని చెప్పుట సమంజసము కాని రుద్రుని యందున్నదని చెప్పుట హాస్యాస్పదమగుటయే గాక ప్రకృత రౌద్రీకరణమునకు హాసము, అపాపవిద్ధుడు నిరంజనుడైన రుద్రునకు త్వగస్థిగత పాపాది సంబంధ కల్పనాత్మకమైన యప్రకృత కల్పనమను దోషము గూడ సంభవించును. కావున మహాన్యాస పదవాచ్యములైన న్యాసములు సాధకునికే గాని శివలింగాదులకు కావని చెప్పిన మా అభిప్రాయమే శాస్త్రతాత్పర్యమని నిష్పన్నమగుచున్నది.

విషయమిట్లుండ, కొందరు పండితమ్మన్యులు మహాన్యాసము రుద్రునకే అనగా నర్మదాబాణాదులకే కాని సాధకునకు కావని భ్రమపడుటయేగాక స్వమత స్థాపనమునకై ఈ క్రింది విధముగా ఉపపత్తిని జూపుచున్నారు.

న్యాసములు సాధకునకే యను పక్షము నాశ్రయించినచో 'అండాభ్యాం నమః' 'గుహ్యాయనమః' 'అపానాయనమః' అను వాక్యములకు స్వాండ గుహ్యాపానాదులకు నమస్కారమనిగదా యర్థము చెప్పవలెను. ఎవని యండాదులకు వాడు నమస్కారము చేయవలయునని విధియుండదుగదా! అదియుగాక పూజా సందర్భమున పునఃస్నాననిమిత్తకమైన యండాద్యంగ స్పర్శనము మహాదోషము, అశ్లీలముగూడ అని.

పై వాదము అవిచారిత రమణీయమేగాక ప్రతివాదియొక్క శాస్త్రార్థ సంప్రదాయానభిజ్ఞతను ప్రాకృతబుద్ధివిలాసమునకు తార్కాణము గూడ. ఇంతవరకు కొనసాగిన గ్రంథమునందు పై వాదమునకు సరియైన శాస్త్రీయ సమాధానము వచ్చియేయున్నది. ఐనను విశదార్థమై పై వాదమును విశ్లేషించి పరిశీలింతము.

సాధకునియొక్క దేహేంద్రియ మనఃప్రాణబుద్ధ్యాదులయందు ప్రాకృతత్వ ధర్మమును తొలగించి పూజ్యదేవతా సామ్యాపత్తిరూప దివ్యత్వము ననుసంధించుట ద్వారా పూజకునియందు పూజకత్వము అనగా పూజించు

నధికారము సిద్ధించుటకు శాస్త్రము న్యాసములను విధించినది. కావున సాధకుడు మంత్రములను సాధన ములుగా చేసికొని ఆయా మంత్రములయందు లేదా మంత్ర వినియోగ వాక్యము లందున్న లింగము (అవయవసూచక శబ్దము)ల ననుసరించి ఆయా అవయవముల యందు దేవతాత్వమును సంపాదించును. ఈ యితికర్తవ్యతలో ఉత్కృష్ట నికృష్టావయవ పరిగణనము కాని నికృష్టావయవములను పరిత్యజించి ఉత్కృష్టావ యవములయందు దేవతాత్వము స్థాపించుటగాని యసంగతము.

ప్రతివాది పక్షమున నికృష్టావయవములయందు ప్రాకృతత్వము తొలగక యున్నందున 'భక్షితేఽపి లశునే న రోగ శాన్తిః' (కులముచెడినా సుఖమైనా దక్కలేదు) అను న్యాయముననుసరించి పూజకత్వయోగ్యత ప్రాప్తముగాలేదు. పూజాపరిసమాప్తి వరకు నికృష్టావయవములను స్థలాంతరముననుంచుట సాధకునకు సాధ్యము కానిది. న్యాససంస్కారము లేని కారణమున ప్రాకృత దోషభూయిష్ఠములైన అంగములయొక్క ఉనికివలన పూజకునకు పరిపూర్ణ యోగ్యత సిద్ధింపమి కృతన్యాసములుగూడ వ్యర్థములగును.

అదియుగాక అశ్లీలమనగా అవయవములు ప్రకృత దేవతాపూజయం దన్వయించకపోవుటయా? లేక అవయవ వాచక శబ్దములా? అని అశ్లీలవాదుల నడుగుచున్నాము. అశ్లీలపదోద్దిష్టములైన అవయవములు పూజపూర్తియగు వరకు తీసి వేరొకచోట పెట్టుటకు వీలులేదు. మూర్ఖుడై ఆ పని చేసినను జీవించుట అసంభవము. ఒకవేళ జీవించినను స్త్రీపుమాది శబ్దములచేత నిర్దేశించుటకు వీలు లేనందున క్లీబాదులవలె పూజకత్వ యోగ్యతను కోల్పోవలసి వచ్చును. కావున ప్రథమపక్షము నిరాకృతము.

ఇక రెండవ పక్షమును విచారింతము. అపేక్షితమైన అర్థము ననుసరించి తద్వాచకశబ్దమును ప్రయోగించవలసినదే. అట్లు ప్రయోగించక పోవుటయే దోషము. ఇది లోకశాస్త్రసమ్మతముగూడ. కావున శాస్త్రము విధించినప్పుడు ఉత్కృష్ట నికృష్టములను తారతమ్యభావము లేక శబ్దోచ్చారణ పూర్వకముగా ఆయా అవయవములను స్పృశించుట, నమస్కరించుటకు

పుణ్యహేతువని శాస్త్రము విధించునప్పుడు నిమిత్తము లేనప్పుడు నికృష్టావయవములేమిటి? ఉత్కృష్టావయవములను గూడ స్పృశించుట, తద్వాచక శబ్దముల నుచ్చరించుటయు ప్రత్యవాయ జనకమనుట శాస్త్ర తాత్పర్యము.

అదియుగాక నికృష్టావయవ శబ్దోచ్చారణము మాత్రమే అశ్లీలమైనచో శాస్త్ర విధిననుసరించి అనుష్ఠాన సమవేతములైన 'పద్భ్యాముదరేణశిశ్నా' 'విష్ణుర్యోనిం కల్పయతు' 'అపానాయస్వాహా' 'శాస్త్రయోనిత్వాత్' మున్నగు మంత్రములు సూత్రములే గాక నర్మదాబాణవాచకమైన లింగశబ్దము గూడ అశ్లీలవాచకమే యగును. శివశివా! ఈ ప్రతివాదికి యెంత దౌర్భాగ్యము ప్రాప్తించినది!!

తుష్యతు న్యాయముననుసరించి యీ న్యాసములు రుద్రునకేయని యంగీకరించినను ప్రతివాదికి అశ్లీల పిశాచమునుండి మోక్షము లేదు. ఎందుకనగా- ప్రాకృతములైన దేవతామూర్త్యవయవములైన యండాదులు తద్వాచక శబ్దములు గూడ అశ్లీలములేగదా. అండాది శబ్దముల నుచ్చరించునపుడు శివలింగాదుల యందవి లేనందున 'అండాభ్యాం నమః' అని నమస్కారము చేయుట వ్యర్థమే యగుచున్నది. దేవతాసాన్నిధ్యముచేత మూర్త్యవయవములు దివ్యములైనందున యచ్చట అశ్లీల ప్రసంగము లేదనినచో అశ్లీలభంజకమైన దివ్యత్వము దేవతామూర్తుల యందు శాస్త్రోక్తమంత్ర న్యాసాదులవలననే అట్టి దివ్యత్వము ప్రాప్తమగుటచే అశ్లీల వ్యవహారమున కాస్కారమే లేదు. మంత్రన్యాసాదులవలెన దేవతామూర్తులయందు మాత్రమే దివ్యత్వము సాధించబడునుగాని సాధకావయవములందు దివ్యత్వము సాధించబడదనుట మూర్ఖలక్షణమేగాని విద్వల్లక్షణముగాదు. ఇంతటితో నీ అశ్లీలవాదిని కాలభైరవునకప్పగించి ప్రకారాంతరముగ మహాన్యాసవిధిని పరిశీలింతము.

"..... అథాతః పంచాంగరుద్రాణాం న్యాసపూర్వకం జపహోమార్చనాభిషేక విధిం వ్యాఖ్యాస్యామః" ఇత్యత్ర విధిశబ్దస్య జపాదిషు ప్రత్యేకమన్వయః అని శాంతి కమలాకరమున విధిశబ్దము ప్రత్యేకముగా జపాదుల

యందన్వయించునని చెప్పబడినది. అనగా శతరుద్రీయమును జపించవలెను. శతరుద్రీయముతో హవనము చేయవలయును. ఇట్లే అర్చనాభిషేకములను గూడ జేయవలయునని అర్థము.

పై సూత్రమునందలి 'పంచాంగరుద్రాణాం' అను సమస్త పదమునకు ఏ మంత్రములకైదు విధములైన అంగన్యాసములు కలవో అవి పంచాంగ రుద్రములని (పంచప్రకారా అంగన్యాసా యేషాంతే పంచాంగరుద్రాః) అర్థము. అవి శతరుద్రీయ మంత్రములే. వానికే ప్రత్యేకముగా జపాదులందు వినియోగము. తదంగముగ న్యాసప్రవృత్తియని విధి సూత్రార్థము.

అర్చానాభిషేకములయందు శివలింగముండుటవలన ఈ న్యాసములు దేవతకేయనిన ప్రతివాదులు రుద్రహవనమున న్యాసములేరికి జేతురు. హవనకర్మ యందు రుద్రునియొక్క అష్టమూర్తులలో నొకటియైన అగ్నియున్నది గదాయని అగ్నియందు స్పర్శరూప న్యాసమును చేయుదురా? అచ్చట స్పర్శ భావనచే తృప్తి పడినను రుద్రప్రతీక నిరపేక్షమైన జపకర్మయందు మహాన్యాసము సాధకునియందు ప్రవర్తించవలసినదే గదా! జపకర్మయందు సాధకునకు, జపేతర కర్మయందు రుద్రునకని ప్రత్యేకముగా విధివాక్యము లేకపోవుటయేగాక వ్యవస్థిత వికల్పార్థకమైన 'వా'ది శబ్దములుగూడ లేకపోవుటచే జపహోమార్చ నాభిషేకములయందంతటను మహాన్యాసము సాధకునకేయను మా పక్షమునే ప్రతివాది యంగీకరించక తప్పదు.

ఇంతకు వస్తుస్థితి యేమనగా స్థిరచరాది ప్రతిష్ఠాంగముగా విధించబడిన న్యాసములు భగవన్మూర్తులయందు దివ్యత్వమునను సంధించుటకని. పూజా జపాద్యవసరములయందు సాధక దేహేంద్రియాదులయందు పూజనీయ దేవతా తాదాత్మ్యరూప దివ్యత్వమునను సంధించుటకు విధించబడిన న్యాసములు సాధకునకని, ఇదియే శాస్త్రార్థ సంప్రదాయవిదుల యభిప్రాయము.

ఈ విషయమునందీ క్రింది ప్రమాణములననుసంధించునది.

1. 'నాదేవో దేవమర్చయేత్' 'శివోభూత్వాశివంయజేత్' మున్నగు ప్రమాణములను పురస్కరించుకొని పరాపూజ–అపరాపూజ–పరాపరపూజా

విధానముల ప్రతిపాదించుచు అపరాఖ్య పూజానంతరము స్వదేహమునందు దేవతా సంఘము నుంచుటయును న్యాసములను చేసికొనవలయును. అట్లు న్యస్త దేవతా సంఘముగల సాధకుడు శ్రీచక్రావరణ దేవతలతో స్వదేహమును, శ్రీ మహాత్రిపురసుందరితో తనను అభిన్నముగా భావన చేయవలయునని యోగినీహృదయ వ్యాఖ్యయైన సేతుబంధము నందు పూజాసంకేత ప్రకరణమున వివరింపబడినది.

చూడుదు : 'ఈదృశాత్మపూజోత్తరం న్యాసాన్ దేవతాసంఘస్య స్వశరీరేऽవస్థాపన రూపాంశ్చతుశ్చత్వారింశత్సంఖ్యాన్నిర్వర్తయేత్ ఆరభేత', 'తదేవ ముక్తరీత్యా స్వదేహే విన్యస్య' 'త్రిపురసుందర్యభిన్నమాత్మానం తదావరణదేవతా సమూహాభిన్నం స్వదేహం చ విభావయేదితి భావః॥'

2. అపరపూజాంగముగా న్యాసమును విధించు 'న్యాసం నిర్వయేద్దేహే షోఢాన్యాస పురస్పరం' అను యోగినీహృదయవాక్యములోని 'దేహే' అను పదమునకు 'దేహే స్వస్యేతి శేషః' అనగా తనయొక్క దేహమునందు గణేశాది షోఢాన్యాసములను చేసికొనవలయునని, మరియు -

కారణాత్ప్రసృతం న్యాసం దీపాద్దీపమివోదితమ్ ।
ఏవం విన్యస్య దేవేశం స్వాభేదేన విచింతయేత్ ॥

అను శ్లోక సందర్భమున సకలజగదాత్మకమైన ప్రకాశ-విమర్శ (శివశక్తి) సామరస్యరూప కారణమువలన 'దీపంబువలన నొండొక దీపంబువోలె ప్రభవించిన యీషోఢాన్యాస సముదాయమును సాధకుడు స్వదేహ దేహావయవములందు న్యస్తము చేసికొని శక్తివిశిష్టములైన శ్రీచక్రావయవములతో స్వావయవములకు, శ్రీచక్రాధిష్ఠిత యైన శ్రీలలితాపరదేవతతో తనకు నభేదమును భావించవలయునని 'దీపికా' వ్యాఖ్యానమునందును చెప్పబడినది.

ప్రపంచసారసంగ్రహము-7వ పటలమున 'ఏవం శంఖపూరణం కృత్వా' మొదలుకొని శ్లో॥ 'న్యాసక్రమాన్నిజతనౌ ప్రయజేతపీఠమ్। హృద్వారిజన్మని సమర్ప్యపరం మహస్తత్॥' వరకు పై విషయమే ప్రతిపాదింపబడినది.

3. 'ఋషిచ్ఛందో దైవతాని న్యసేన్మంత్రస్య మంత్రవిత్ ।

ఆత్మనో మూర్ధ్నివదనే హృదయే చ యథాక్రమమ్ ॥' (శారదాతిలకమ్-8) అను శ్లోకమును వ్యాఖ్యానించుచు 'మంత్రస్య' అను పదముచే మంత్రసామాన్యమును గ్రహించవలయునని, న్యాసములు దేవతకు గూడ ప్రాప్తించవచ్చునుగదా యను సందేహ నివృత్తికై మూలమున 'ఆత్మనః' అని సాధకుడు గ్రహించబడినాడని కావున అజపా ప్రణవాది సకల మంత్ర న్యాసములు సాధకుడే చేసికొనవలయునని స్పష్టము చేయుటయేగాక మంత్రసిద్ధిని పొందినవాడుగూడ న్యాస సంస్కారము లేక ఆచరించిన పూజా జపార్చనాదులాసురకర్మలని, అవి నిష్ఫలములని, దేవతా భావ ప్రదములగు న్యాసములనెవడు ప్రతినిత్యము చేసికొనునో వాడు మంత్రసిద్ధిని పొందునని, అకృతన్యాసుడై మంత్రములను జపించు మూఢాత్ముని వ్యాఘ్రము మృగశిశువులను వలె విఘ్నములు బాధించునని న్యాసజాలాత్మక కవచమును కలిగియున్న సాధకుని జూచిన విఘ్నములు సింహమును జూచిన గజములవలె తొలగిపోవునని, కావున సాధకుడు దేవతాభావసిద్ధికై స్వదేహమునందు మంత్రాక్షరాది న్యాసముల జేసికొనవలయునని -

'ఇతి విన్యస్తదేహోఽసౌ భవేద్గంగాధరః స్వయమ్ ।

తతస్సమాహితో భూత్వా ధ్యాయేద్దేవం సదాశివమ్ ॥'

మున్నగు అనేక తంత్రవచనములను ఉదాహరించినాడు.

4. బ్రహ్మచర్యాద్యాశ్రమ భేదములను పురస్కరించుకొని సృష్టి-స్థితి-లయాత్మకములైన న్యాసములలో సాధకుడు తనకు వర్తించిన న్యాసములను చేసికొని తాను ప్రాకృతుడనను పశుభావమును వర్జించి సాక్షాచ్ఛివ స్వరూపుడై శివోఽహమ్మను భావనాధార్ఢ్యము కలిగి శివునారాధించవలయునని శివపురాణమునందలి వాయవీయ సంహితోత్తరభాగము నందలి 22వ అధ్యాయమునందు న్యాసవిధి సవిస్తరముగా చెప్పబడినది.

న్యాసఫలస్వరూపుడైన ఆ పరమేశ్వరుడు గూడ ఆత్మానుసంధానమొనర్చునపుడు లోకమున కనుష్ఠాన విధినుపదేశించుటకు - ధ్యానాంగముగ

సద్యోజాతాది పంచబ్రహ్మన్యాసములను చేసికొనినట్లు ఋషికల్పుడైన కాళిదాస మహాకవి వర్ణించిన

శ్లో: అమీహి వీర్యప్రభవం భవస్య జయాయ సేనాన్యముశన్తి దేవాః ।
సచత్వదేకేషు నిపాతసాధ్యో బ్రహ్మాజ్గభూర్బ్రహ్మణి యోజితాత్మా ॥
(కుమార-3-15)

అను శ్లోక సందర్భమున పదవాక్యప్రమాణజ్ఞుడైన మల్లినాథసూరి మంత్రన్యాస పూర్వకముగా బ్రహ్మమును ధ్యానించుచు (మంత్రన్యాసపూర్వకం బ్రహ్మధ్యాయన్నిత్యర్థః అని వ్యాఖ్యానించినాడు.

కావున సదాశివుడే న్యాసములననుష్ఠించగా మనబోటి ప్రాకృతులకు న్యాసానుష్ఠానమెంత ముఖ్యమో అపరిత్యాజ్యమో బుద్ధిమంతులు గ్రహించకపోరు. అఖిల దర్శన సార్వభౌములైన శ్రీమదప్పయదీక్షితేంద్రులు గూడ తాము వ్రాసిన 'శివార్చన ప్రకాశః' అను గ్రంథమునందు గూడ మేము నుడివిన సిద్ధాంతమునే ప్రతిపాదించినారు.

ఇట్లు విచారించ న్యాసవిధిని సంపూర్ణముగా నిర్వర్తించుకొని కృతకృత్యుడైన సాధకుడు సర్వయోగి పూజ్యుడై విరాజిల్లును. అతనికి పూజింపదగినవారు లేకపోవుటయే గాక స్వయముగ పరమేశ్వర స్వరూపుడగుటచేత నతడే యందరకు పూజ్యుడని -

'నాస్త్యస్య పూజ్యో లోకేషు పితృ మాతృముఖోజనః ।
స ఏవ పూజ్యస్సర్వేషాం సస్స్వయం పరమేశ్వరః ॥'

న్యాసఫలమును నుడివి న్యస్తగాత్రుడైన సాధకుడెవ్వని క్రోధమున నమస్కరించునో వాడు సద్యస్కాలముననే యవసాదనము నొందగలడని న్యాసమహిమాతిశయమును సప్రమాణముగ ప్రకటించినారు.

ఇంకను సూక్ష్మేక్షికతో పరిశీలించగా ప్రాకృతత్వ ధర్మాపనోదన పూర్వకముగా పూజనీయ దేవతాత్వరూప దివ్యత్వమునను సంధించు న్యాసములకు పరమ ప్రయోజనము సాధకునకద్వితీయ బ్రహ్మ భావమును

కలిగించుటయేయని న్యాసతత్త్వము నామూలాగ్రమునెఱింగిన శ్రీభాస్కరరాయలు సేతుబంధమున-

'ఖం వాయుమగ్నిం సలిలం మహీంచ
జ్యోతీంషి సత్త్వాది దిశోద్రుమాదీన్ ।
సరిత్ సముద్రాంశ్చ హరేః శరీరం
యత్కించభూతం ప్రణమేదనన్యః॥'

అను విష్ణుభాగవత వచనానుసారము దేవ్యనన్యత్వము ననుభవించుచున్న సాధకునకు తనతోగూడ సర్వము నమస్కార్యమే యగుచున్నదియని నుడివినచో తనకంటె తాను నమస్కరింపదగినవాడు ఉత్కృష్టుడే యనుటచేత అభేదస్థితికి విరోధము దాపురించు చున్నదిగదా! మరియు విజాతీయ ప్రత్యయము తిరస్కరింపబడకపోవుటచేత న్యాసవిధిని నిర్వర్తించుకొనినట్టి పురుషధౌరేయునికి గూడ సర్వపూజ్యత్వహానియు తప్పదు గదా! తనకంటెను ఉత్కృష్టమగు మరియొక తత్త్వము నంగీకరించినచో పూర్వమువలె భేదము నపనయించుట యెట్లని సంశయించరాదు.

తాదాత్మ్యంగీకార సందర్భమున 'అన్యోన్యగురవో విప్రాః' అను న్యాయమును పురస్కరించుకొని యొండొకరికి నమస్కరించుపట్టున వాస్తవమైన ఉత్కృష్టాప కృష్టత్వము లేకున్నను నమస్కార్య నమస్కర్తృ నిమిత్తకమైన తాత్కాలికమైన కల్పిత భేదము కన్పడుచున్నను పరమార్థముగ అభేద తాత్పర్యము లక్ష్యమగుటచే అది (కల్పితభేదము) అకించిత్కరమే కాగలదు. ఐనను తనకు తాను నమస్కరించుకొనుట పొసగమి స్వభిన్నత్వము గూడ అచట విశేషణీయము కాగలదు గదాయని శంక రాగా తనయందును బ్రహ్మభావనచేత 'తస్మైమహ్యాం నమో నమః' అను అభియుక్త వచనానుసారము స్వనమస్యత్వమిష్టమే కాగలదు.

అముద్రితాలు అసంపూర్ణగ్రంథాలు

1 నామ సాహస్రి

విష్ణు సహస్ర నామ శాంకర భాష్య స్వ పద్యమయ కృతిః.

2 ఆంధ్ర ఋషులు భావ లహరులు

3 జ్యోత్స్నాలక్ష్మీ కూంసా శతశ్లోకీ

Department of History of Medicine

వైద్యచరిత్ర శాఖ

సంస్కృత పండితుడు

Upgraded Department of History of Medicine.

శృంగేరి శారదాపీఠ ఆస్థాన విద్వాంసులు
సాహిత్యశిరోమణి, ఆయుర్వేదాచార్య

శాస్త్రుల విశ్వనాథశర్మగారు

జననీజనకులు	:	శాస్త్రుల గుండయ్యశాస్త్రి-అన్నపూర్ణమ్మ
జన్మతేది	:	4-3-1926
జన్మస్థలము	:	శివంపేట, నర్సాపురం (తా), మెదక్ జిల్లా
విద్యార్హతలు	:	సాహిత్యశిరోమణి(1949), హిందీభూషణ(1953), ఆంధ్రభాషాప్రవీణ(1955), వేదాన్త బి.ఓ.ఎల్.(1958), వ్యాకరణ బి.ఓ.ఎల్.(1959), ఆయుర్వేదాచార్య(1965), కరపాత్రిస్వామిశ్రీచరణులనుండి పాదుకాంతదీక్ష(1978).
ముద్రిత గ్రంథములు	:	రాజోపచార పూజాకల్పః(1960), శోభకృత్‌వత్సర క్షయాధిమాసమీమాంసా(1963), శ్రీవనదుర్గాసుప్రభాతమ్(1969), ఏడుపాయలు వనదుర్గా గరుడగంగా మాహాత్మ్యము (1963), పౌరోహిత్యమీమాంసా(1970), విశ్వసంస్కృత శతాబ్దిగ్రంథః-ఆంధ్రరాజ్యవిభాగః(1973), ఖేదసంహితా చారిత్రాకానుశీలనమ్, రాజమాననోల్లాసము (ఆంధ్రభాషా వివరణము-చారిత్రాకానుశీలనము)(1993).
పరిష్కరణము	:	శ్రీరామనవరాత్రోత్సవకల్పః
పురస్కారములు	:	గజారోహణము (1961) కనకాభిషేకము (1985)
స్థాపించిన సంస్థలు	:	ఆంధ్రప్రదేశీయ పురోహిత బ్రాహ్మణ పరిషత్ వ్యవస్థానము (1971), ఆంధ్రప్రదేశీయ పురోహిత బ్రాహ్మణ వేదవిద్యా పీఠమ్ (1971), శాంకరాద్వైత సంస్కృత పాఠశాల (1982).
శ్రీకైవల్యము	:	5-5-1985

కేశవ గ్రాఫిక్స్, వరంగల్. 9866568549